# Dr. T. Harinarayana, Scientist ‘G’ (Director Grade), NGRI elected as a
**Fellow of the A.P. Akademi of Science, 2008**

The Hindu, Saturday, August 2, 2008

## Scientist elected fellow of APAS

**HYDERABAD:** Harinarayana, scientist “G”(director’s grade), National Geophysical Research Institute (NGRI), has been elected a fellow of the Andhra Pradesh Akademi of Sciences. Recently, he had won the AP Scientist Award given by the State government for the newly introduced field of earth and planetary sciences. Dr. Harinarayana is an executive member of the International Association of Geomagnetism and Aeronomy, a member of the Russian Academy of Natural Sciences.



Vaartha, Saturday, August 2, 2008

## ఎపిఅకాడమీ ఆఫ్ సైన్సెస్ సభ్యునిగా హరినారాయణ

ప్రభాతవార్త, సిటీబ్యూరో
హైదరాబాద్, ఆగస్టు 1

నేషనల్ జియోఫిజికల్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ టి.హరినారాయణ ఎపి అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కు సభ్యునిగా ఎన్నికయ్యారు. డైరెక్టర్ల గ్రేడ్ శాస్త్రవేత్త అయిన హరినారాయణ భూమి, ఖగోళ శాస్త్రాలపై విస్తృత పరిశోధనలు నిర్వహించారు. ఎపి సైంటిస్టు అవార్డును కూడా అందుకున్న హరినారాయణ ప్రస్తుతం ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ జియోమాగ్నటిజం అండ్ ఏరోనమీ సంస్థకు కార్యవర్గ సభ్యునిగా వ్యవహరిస్తున్నారు. రష్యన్ అకాడమీ ఆఫ్ న్యాచురల్ సైన్సెస్ ,జపాన్‌లోని ఎలక్ట్రో మాగ్నటిక్ స్టడీస్ ఫర్ ఎర్త్‌క్వేక్స్ సంస్థకు కూడా కార్యవర్గ సభ్యునిగా వ్యవహరిస్తున్నారు. 1990-91 సంవత్సరానికి నేషనల్ మినరల్ అవార్డును కూడా అందుకున్న హరినారాయణ 2004 సంవత్సరంలో ప్రతిష్ఠాత్మకమైన హాగ్ ఇంటర్నేషనల్ అవార్డును కూడా అందుకున్నారు. 60 పరిశోధనా పత్రాలు సమర్పించిన హరినారాయణ రెండు డాక్టరేట్లు కలిగి ఉండటం విశేషం. హరినారాయణ ఎంపిక పట్ల ఎన్‌జిఆర్ఐ శాస్త్రవేత్తలు సిబ్బంది హర్షం ప్రకటించి అభినందించారు.